విషయము నెం.48.

రి.క.నెం.ఎం.ఐ.జి-1/బి38/ఎం.వి.పి.

విషయము :- కేటాయింపులు - విశాఖ నగరాభివృద్ధి సంస్థ - మువ్వలవాని పాలెంలో శ్రీ ఎమ్.త్యాగరాయులు గారి పేరున కేటాయించిన గృహము నెం.ఎం.ఐ.జి-1బి/38ని వారి తండ్రి గారి గుండె జబ్బుకు నయము చేసుకొనుటకు అగు ఖర్చు గురించి గృహము అమ్ముకొనుట గురించి.

---

మువ్వలవానిపాలెం గృహము నెం.ఎం.ఐ.జి-1బి38, శ్రీ ఎం.త్యాగరాయులు గారి పేరున కేటాయించ బడినది. వీరు గృహము యొక్క మొత్తం ఖరీదు చెల్లించి తే/16-2-85దీన గృహమును తమ పేరున రిజిష్ట్రేషను చేయించుకొనిరి.

శ్రీ ఎం.త్యాగరాయులు గారు తమ లేఖ తే/11-05-1987దీన ద్వారా తెలియ చేసినది ఏమనగా వారి తండ్రి గారు గుండె జబ్బు నయము చేసుకొనుటకు చాలా స్పెషల్ ట్రీట్మెంటు అవసరమయి ఉన్నదనియు దానికిగాను డా. జి.జస్వంత్ గారు ఎం.డి., డి.టి.ఎల్.హెచ్ వారు యిచ్చిన మెడికల్ సర్టిఫికేట్ జతపరచినారు. వీరు యింకను తెలియచేసినది ఏమనగా వారు వారి తండ్రి గారిని మద్రాసులో అపోలో ఆసుపత్రిలో గాని లేక వెల్లూరు లోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో గాని చేర్చుటకు నిశ్చయించుకున్నారని దానికి గాను చాలా డబ్బు అవసరమగునని అన్నారు. వీరు ఆ ఖర్చు భరించే శక్తి లేదని అందుచేత తమకు కేటాయించిన గృహమును అమ్ముటకు అనుమతి యివ్వవలసినదిగా కోరినారు.

విశాఖ నగరాభివృద్ధి సంస్థ తీర్మానం నెం.23, తే/12-04-1986దీలో, గుండె మరియు మూత్ర పిండముల మార్పిడి అవసరమయిన పక్షములోను మరియు కేన్సరు, మరియు కరోనరీ బైపాస్ సర్జరీ మొదలగు వ్యాధులచే బాధ నొందు వారి చికిత్స నిమిత్తమై అధికముగా డబ్బు అవసరమైన పక్షములో గృహమును అమ్ముకొనుటకు అనుమతి యివ్వవచ్చునని తీర్మానించిరి. కానీ వీరి తండ్రి గారికి వచ్చిన గుండె జబ్బును మద్రాసులో చికిత్స చేయించుకొనుటకు చాలా డబ్బు అవసరమగునని అందుచేత గృహమును అమ్ముకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరినారు.

పై కారణములచేత మువ్వలవానిపాలెంలోని గృహము నెం.ఎం.ఐ.జి-1బి/38ను అమ్ముకొనుటకు అనుమతి గురించి ఈ విషయమును బోర్డు ముందుంచడమైనది.

48

48. ఆమోదించడమైనది.

అధ్యక్షులు.